## తూప్రాన్ సిఐ రంగాకృష్ణ ను సన్మానించిన కాంగ్రెస్ జిల్లా నాయకులు బుడ్డ భాగ్యరాజ్



**హైదరాబాద్ పెన్ పవర్:**తూప్రాన్ మండల కేంద్రంలో.శుక్రవారం ఉదయం తూప్రాన్ కు నూతనంగా విచ్చేసిన పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ను రంగాకృష్ణను జిల్లా కాంగ్రెస్ నాయకులు బుడ్డ భాగ్యరాజ్ ఆధ్వర్యంలో నాయకులు జై హనుమాన్ రియల్ ఎస్టేట్ నాయకులు ఘనంగా శాలువాతో సన్మానించి పూలమాలతో సత్కరించి స్వాగతం పలికారు ఈ సందర్భంగా బుడ్డ భాగ్యరాజ్ మాట్లాడుతూ తూప్రాన్ సర్కిల్ పరిధిలో శాంతియుత వాతావరణంలో ప్రశాంతంగా విధులు నిర్వహించడానికి తమ వంతు సహకారం అందిస్తామని అన్నారు తూప్రాన్ పట్టణం మనోరబాద్ శివంపేట్ వెల్దుర్తి పోలీస్ స్టేషన్లో పరిధిలో సర్కిల్ విభాగం మంచి పని చేసి పేరు తీసుకురావాలని సిఐ కృష్ణ గారిని సూచించారు. ఈ కార్యక్రమంలో కుమ్మరి రమేష్, తాటి విశ్వం, నాగరాజుగౌడ్, పన్నీరురాము, బలరాం రెడ్డి, తూప్రాన్ మండల ఆర్ఎంపి%ഠ% పి.ఎం.పి డాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు అప్సర్ భాయ్, దొంతి యాదగిరి, డాక్టర్ ఆంజనేయులు, కిష్టాపూర్ రవి, బల్లెబోయిన మహేష్ యాదవ్, గెంట్యాల నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.ഠ

## ఘనంగా దయాకర్ రెడ్డి జన్మదిన వేడుకలు

**హైదరాబాద్ పెన్ పవర్:**మహేశ్వరం నియోజకవర్గం, సరూర్నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దయాకర్ రెడ్డి జన్మదిన వేడుకలను అభిమానులు ఘనంగా నిర్వహించారు శాలువులతో బొకేలతో సత్కరించి తదనంతరం కేక్ కత్తిరించి ఒకరిని ఒకరు తినిపించుకుంటూ ఆనందం వ్యక్తపరిచారు దయాకర్ రెడ్డి మాట్లాడుతూ నా పుట్టినరోజు వేడుకలకు తరలివచ్చిన అభిమానులకు, నాయకులకు, కార్యకర్తలకు ,మిత్రులకు, శ్రేయోభిలాషులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ అనిత దయాకర్ రెడ్డి ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు

# సంపూర్ణత అభియాన్ లక్ష్యాలను సమష్టిగా సాధిద్దాం.



- **జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.**

**హైదరాబాద్ పెన్ పవర్:**జిల్లాలో నీతి ఆయోగ్ సంపూర్ణత అభియాన్ లక్ష్యాలను సమన్వయంతో సాధిద్దామని కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. నీతి అయోగ్ ఆస్పిరేషనల్ జిల్లా మరియు ఆస్పిరేషన్ మండలం ఆకాంక్షిత బ్లాగ్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం గుండాల లో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పాల్గొన్నారు. ముందుగా గుండాల గ్రామ కూడలి నుంచి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వరకు నిర్వహించిన అవగాహన ర్యాలీలో కలెక్టర్ పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులు మరియు అధికారులతో మన జిల్లాను ఆకాంక్షిత జిల్లా నుండి స్ఫూర్తి దాయక జిల్లాగా మార్చడానికి నా వంతు సహాయం చేస్తానని ప్రతిజ్ఞ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో ఐదు రకాల మొక్కలు నాటారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని అంగన్వాడి కేంద్రాల్లో అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తామన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో టీచర్లు పిల్లల యొక్క బరువు కచ్చితంగా నమోదు చేయాలని, ఎస్ ఎ ఎం/ ఎం ఎ ఎం పిల్లలను గుర్తించి వారిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులను ఆదేశించారు. ఆశ మరియు ఏఎన్ఎం లు గర్భిణీ స్త్రీలను గుర్తించి వారిని మొదటి త్రైమాసికం లోపు ఆరోగ్య కేంద్రంలో నమోదు చేపించాలని, మరియు పిల్లలకు అన్ని రకాల టీకాలు సరైన సమయంలో వేయించడం పై ప్రత్యేక శ్రద్ధ చూపించాలని అధికారులకు సూచించారు. సంఘ మహిళలు కుట్టు మిషన్ మోటారు అమర్చి స్కూల్ యూనిఫాంలో తయారు చేయడం వలన తక్కువ శ్రమతో ఎక్కువ పనిచేయవచ్చు అని సూచించారు.

పిల్లలకు పుస్తకంలోని పాఠాలను, మన నిత్య జీవితంలో జరుగుతున్న అంశాలతో పోలుస్తూ బోధన చేయడం ద్వారా పిల్లలకు మరింత అవగాహన కలిగి వారు సులభతరంగా పాఠాలు నేర్చుకునేందుకు ఉపయోగపడుతుందని కలెక్టర్ సూచించారు. సంపూర్ణత అభియాన్ లో జిల్లాను ప్రథమ స్థానంలో ఉంచేందుకు అధికారులు సమష్టిగా కృషి చేయాలన్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో పనిచేస్తూ ఉద్యోగులు, అంగన్‌వాడీ సిబ్బంది, ఆశ, ఆరోగ్య కార్యక ర్తలు పంచాయతీ కార్యదర్శులు, ఉపాధ్యాయులు సమన్వయం చేస్తూ అవసరమైన చర్యలు చేపట్టాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో భాగంగా మండల స్థాయి లో ప్రభుత్వ పాఠశాలలో పోషకాహారం తీసుకోవడం వల్ల విద్యార్థుల పై ప్రభావం అంశంపై నిర్వహించిన వ్యాసరచన పోటీలలో భాగంగా గెలుపొందిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. మహిళా శిశు సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో ఆరుగురు గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో హెల్త్ న్యూట్రిషన్, విద్య, వ్యవసాయం మొదలైన శాఖలు వారు ఏర్పాటు చేసిన స్టాల్స్ ను కలెక్టర్ పరిశీలించి, తగు సూచనలు చేశారు. అనంతరం జగ్గు తండాలోని అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి అక్కడ పిల్లలకు మరియు గర్భిణీ స్త్రీలకు అందుతున్న సౌకర్యాలు మరియు పోషక ఆహార పంపిణీ గురించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడి కేంద్రంలో నీటి నిల్వకు ట్యాంక్ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

అనంతరం కాంచనపల్లి క్రీడా పాఠశాలను సందర్శించి అక్కడ విద్యార్థులతో ముచ్చటించారు. క్రీడా మైదానం మరియు కావలసిన మౌలిక సదుపాయాల గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన, సిపిఓ శ్రీనివాసరావు, మహిళ శిశు సంక్షేమ అధికారి విజేత, జిల్లా వైద్య శాఖ అధికారి భాస్కర్ నాయక్, జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారి, ఆస్పిరేషనల్ బ్లాగ్ ఫెల్లో నవనీత్ మరియు అంగన్వాడీ టీచర్లు,కార్యకర్తలు, వైద్య శాఖ సిబ్బంది, ఆశ వర్కర్లు, ఏఎన్ఎంలు,పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# వికలాంగుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి ......

- **పెన్షన్ పెంచుతూ తీర్మానం చేసి అమలు చేయాలి....**
- **ధరణకోట నర్సింహ**
- **వి.హెచ్.పి.ఎస్ జిల్లా అధ్యక్షులు.**

**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణ రాష్ట్రం లో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో లో పేర్కొన్న ప్రకారం వికలాంగుల పెన్షన్ నాలుగు వేల నుండి ఆరు వేలకు, ఇతర పెన్షన్లు రెండు వేల నుండి నాలుగు వేలకు పెంచుతూ తీర్మానం చేసి, వెంటనే పెంచిన పెన్షన్లు ఇవ్వాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు ధరణికోట నర్సింహ డిమాండ్ చేశారు.మహాజన నేత మంద కృష్ణ మాదిగ పిలుపుమేరకు శు క్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి, అడిషనల్ కలెక్టర్ గంగాధర్ కు వినతిపత్రం అందజేశారు.వికలాంగుల ధర్నా కు ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా అధ్యక్షులు ధరణికోట నర్సింహ మాట్లాడుతూ వికలాంగుల హక్కుల చట్టం -2016 ను రాష్ట్రంలో ఖచ్చితంగా అమలు చేయాలని, వికలాంగుల శాఖ కు స్వయం ప్రతిపత్తి కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.స్థానిక సంస్థల్లో వికలాంగులకు 5 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని,తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ లో వికలాంగులకు 5 శాతం బడ్జెట్ కేటాయించి,ఖర్చు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులు ఎస్ కె షబ్బీర్, అనంతుల ఎల్లారెడ్డి ఎర్ర వీరన్న, బర్రె శంకర్, జిల్లా నాయకులు జాగిల్లాపురం అయిలయ్య, మచ్చ ఉపేందర్, సింగారం రమేష్, ధనుంజయ,లాలయ్య, కరుణాకర్,ఇప్పల రమేష్, వెంకట రమణ, యూనిస్ తదితరులు పాల్గొన్నారు.



# సమ్మక్క సారక్క జాతర క్యాలెండర్ లో సెలవు దినంగా ప్రకటించాలని- జిపస్పి కార్యనిర్వహాక అధ్యక్షులు పూనెం ప్రతాప్



**హైదరాబాద్ పెన్ పవర్:**వాజేడు మండల కేంద్రంలో ఆదివాసి నాయకుల సమావేశంలో గొండ్వానా సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా కార్యనిర్వహాక అధ్యక్షులు పూనెం ప్రతాప్ పాల్గొని మాట్లాడాతూ ఏజెన్సీ ప్రాంత ఆదివాసి చట్టాలు పూర్తి స్థాయిలో అమలుకు నోచుకోవడం లేదని అన్నారు. అధికారులు ఏజెన్సీ ప్రాంత చట్టాలను అమలు చెయ్యడంలో పూర్తిగా విఫలం అవుతున్నారని ఆదివాసులకు తీరని అన్యాయం జరుగుతుందని ఆయన ప్రసంగించారు. అలాగే ములుగు జిల్లా పేరును సమ్మక్క సారక్క ములుగు జిల్లా పేరుగా మార్చే విధంగా ప్రత్యేక చొరవ తీసుకున్న ఆదివాసి బిడ్డ మంత్రి దనసరి సీతక్క కి గొండ్వాన సంక్షేమ పరిషత్ సంఘం నుండి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

అలాగే తెలంగాణ కుంభమేళా జాతరగా మేడారంనకు ప్రత్యేక గుర్తింపు ఉందని,ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం గ్రామంలో అతిపెద్ద ఆదివాసి జాతరగా సమ్మక్క-సారలమ్మ ప్రసిద్ధి గాంచిందని తెలిపారు. ఈ జాతరకు రాష్ట్రంతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి కూడా భారీగా జనం వస్తారని కాగా సమ్మక్క-సారలమ్మకు మరో అరుదైన గౌరవం ఇవ్వాలంటే తెలంగాణ కుంభ మేళాగా పిలువబడే సమ్మక్క సారలమ్మ జాతర క్యాలెండర్లో సెలవు దినంగా అధికారకంగా ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి నాయకులు బోదేబోయిన సురేష్, పద్ధం సుధాకర్,కార్యకర్తలు పర్సిక అనిల్,బాబురావు,సమ్మయ్య తదితరులు ఉన్నారు.

# సకాలంలో బస్సులు నడిపించాలంటూ విద్యార్థుల రాస్తారోకో



**హైదరాబాద్ పెన్ పవర్:** రాజపేట మండలం పుట్టగూడెం గిరిజన తండా, కొండేరు చెరువు గ్రామం చెందిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు శు క్రవారం సాయంత్రం రాజపేట మహాత్మా గాంధీ కూడలి వద్ద రాస్తారోకో చేశారు. బస్సులను ఇతర వాహనాలను ఆపి ఆందోళన చేపట్టారు. సకాలంలో తమకు ఉదయం సాయంత్రం బస్సులను నడిపించాలంటూ నినాదాలు చేశారు. బస్సు డ్రైవర్ నచ్చ చెప్పినప్పటికీ ఆందోళన విరమించలేదు. కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం మండల శాఖ అధ్యక్షులు ఇంజ నరేష్ విద్యార్థులకు నచ్చజెప్పి ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని ఫోన్ ద్వారా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య దృష్టికి తీసుకెళ్లారు. రెండు రోజుల్లో సమస్యను పరిష్కరించన్నట్లు ఎమ్మెల్యే హామీ ఇచ్చినట్లు ఇంజ నరేష్ తెలిపారు. దీంతో విద్యార్థులు ఆందోళన విరమించారు.

# మెగా డీఎస్సీ వేసి, నిరుద్యోగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కలెక్టరేట్ ముట్టడించే క్రమంలో అదుపులో తీసుకున్న పోలీసులు.....

**హైదరాబాద్ పెన్ పవర్:**యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున బి జె వై ఎం ఆధ్వర్యంలో మెగా డీఎస్సీ వేసి, నిరుద్యోగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కలెక్టరేట్ ముట్టడించే క్రమంలో అదుపులో తీసుకున్న పోలీసులు. ఛలో కలెక్టరేట్ లో భాగంగా 1.గ్రూపు పోస్టుల సంఖ్య పెంచాలి, 2.గ్రూప్-1 మేయిన్స్ కు 1బీ100 నిష్పత్తి పాటించాలి, జి ఓ 46 రద్దు చెయ్యాలి, 3. నిరుద్యోగభృతి అమలుచెయ్యాలి అని, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను మరిచి, నిరుద్యోగులతో చెలగాటము ఆడుతున్నారని, బి జే వై ఎం డిమాండ్ చేస్తుంది అందులో భాగంగా నేడు




కలెక్టరేట్ ముట్టడిలో బి జె వై ఎం జిల్లా ఉపాధ్యక్షులు కంతుల శంకర్, మండల అధ్యక్షులు కొరుటూరి మధు , ఆలేరు పట్టణ అధ్యక్షులు బోగ శివను ముందస్తుగా అధుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కు తీసుకెళ్లడం జరిగింది.

# ఎంపీటీసీ చేగూరి భరతమ్మ గోపాల్ పదవి విరమణ సందర్భంగా సన్మాన కార్యక్రమము ..



**హైదరాబాద్ పెన్ పవర్:** పహిల్వాన్‌పురం- టేకుల సోమారం ఎంపీటీసీ చేగూరి భారతమ్మ గోపాల్ పదవీ విరమణ సందర్భంగా ఈ రోజు %దీ=ా% పార్టీ గ్రామ శాఖ అధ్వర్యంలో వీడ్కోలు లికార్యక్రమానికి
ముక్య అతిధి గా జిల్లా పార్టీ నాయకులు పడమటి మమత నరేందర్ రెడ్డి లి
విచ్చెసి, వారు ఈ అయిదు సంవత్సరాల కాలంలో చేసిన కార్యక్రమాలను గుర్తు చేసుకున్నారు..

అనంతరము వారికి శాలువా కప్పి ఘనంగా సన్మానించడం జరిగింది....

ఈ సందర్భంగా పలువూరు కార్యకర్తలు శాలువాలతో వారిని సత్కరించుకున్నారు...

ఈ సన్మాన కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు చేగూరి జంగయ్య , గ్రామ పార్టీ నాయకులు, యువత , గ్రామ ప్రజలు పాల్గొన్నారు...

# ఆరోగ్య ఫిజియోథెరపీ క్లినిక్ ప్రారంభించిన డాక్టర్ విజయ్ భార్గవ్,తంగళ్లపల్లి రవి



**హైదరాబాద్ పెన్ పవర్:**యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలో నూతనంగా ఏర్పాటుచేసిన ఆరోగ్య ఫిజియోథెరపీ క్లినిక్ ను ఇండియన్ మెడికల్ అసోసియేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు, ప్రముఖ వైద్యులు డాక్టర్ విజయ్ భార్గవ్, పీసీసీ డెలిగేట్ మెంబెర్ తంగళ్ళపల్లి రవికుమార్ కలిసి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆరోగ్య ఫిజియోథెరపీ ద్వారా బ్యాక్ పెయిన్,నెక్ పెయిన్, షోల్డర్ పెయిన్, నీ పెయిన్ సంబంధించిన వైద్యం అందించబడుతుందని,దీని భువనగిరి పట్టణ జిల్లా ప్రజలు ఉపయోగించుకోవాలని అన్నారు. అనంతరం ఆరోగ్య ఫిజియోథెరపీ క్లినిక్ డాక్టర్ ఎజాజ్ ను శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో కౌన్సిలర్ ఖాజా అజీముద్దీన్ ,మొహమ్మద్ జలీల్,మొహమ్మద్ జాకీర్,అఫ్రోజ్ తదితరులు పాల్గొన్నారు.

# మండలం లో పలుచోట్లా ఫ్రైడే డ్రైడే కార్యక్రమం

**హైదరాబాద్ పెన్ పవర్:**వాజేడు మండలం జగన్నాథపురంగ్రామంలో వాజేడు ప్రభుత్వ వైద్య అధికారి మధుకర్ గారి ఆధ్వర్యంలో
వైద్య సిబ్బంది ఆశ కార్యకర్తలు గ్రామపంచాయతీ సిబ్బంది ఫ్రైడే డ్రై డే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి వెళ్లి నిలువగా ఉన్న నీరుని పారబోయటం డ్రమ్ములు, కూలర్ లో పాత టైర్లలో, తాగిపడేసిన కొబ్బరిబోండాలలో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని తెలిపారు. కాల్వలలో తిమోపాస్ మందు చల్లటం వీధులలో బ్లీచింగ్ పౌడర్ చల్లటం చేశారు. గ్రామస్తులు వర్షాకాలం వచ్చే వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వీధి కుక్కల బారిన పడకుండా జాగ్రత్తగా ఉండాలని, దోమలు పుట్టకుండా కుట్టకుండా చూసుకోవాలని ప్రతి ఒక్కరూ దోమతెరలు వాడాలని మీ ఆరోగ్యం మీ చేతిలో ఉందని ప్రతి ఒక్కరూ భోజనం ముందుసబ్బుతో చేతులు కడుక్కోవాలి అని తెలియచేశారా. గ్రామపంచాయతీ నాగారంలో ద మరియు గ్రామపంచాయతీ మొరుమూరు గ్రామం పగల్లపల్లిలో ఫ్రైడే ఫ్రైడే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి మధుకర్,పల్లె దవాఖాన వైద్యాధికారి గ్యానస, హెల్త్ సూపర్వైజర్ కోటిరెడ్డి,హెల్త్ అసిస్టెంట్ చిన్న వెంకటేశ్వర్లు,శేఖర్, ఛాయాదేవి,ఆశా కార్యకర్తలు, గ్రామపంచాయతీ సిబ్బంది మొదలగువారు పాల్గున్నారు.

# సుభాష్ నగర్ కాలనీలో పర్యటించిన భద్రాచలం ఎంఎల్ఏ డాక్టర్ తెల్లం వెంకట్రావు.



**హైదరాబాద్ పెన్ పవర్:**భద్రాచలం సుభాష్ నగర్ కాలనీలో పలు సమస్యలు ఉన్నాయని తెలుసుకొని పరిష్కరించడానికి భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు సందర్శించారు. సుభాష్ నగర్ కాలనీలో అంగన్వాడి కేంద్రం శిధిల అవస్థ పరిస్థితిలో ఉండటానికి చూసి వెంటనే జిల్లా అధికారులతో మాట్లాడి మరమ్మత్తు పనులు ప్రారంభించడం ఆదేశించారు... కాలనీలో ప్రజలు రోడ్లు మరియు డ్రైనేజ్ వ్యవస్థ సరిగా లేదని విన్నవించుకోగా , నూతన రోడ్లు, డ్రైనేజీలు ఏర్పాటు చేయాలని తెలియజేయగా వెంటనే గ్రామపంచాయతీ అధికారులతో మాట్లాడి పూడిక తీయాలని, నూతన రోడ్లు , డ్రైనేజీలు నిర్మించాలని ఆదేశించారు. ఖాళీ స్థలాల్లో మొలిచిన పిచ్చి మొక్కల వలన దోమలతో ఇబ్బందులు పడుతున్నామని కాలనీవాసులు తెలియజేయగా వెంటనే ఎమ్మెల్యే అక్కడే ఉన్న ఈవో తో మాట్లాడి జెసిబి ని తెప్పించి మొక్కలు తీసివేత ప్రారంభించారు... కరకట్టకు ఆనుకొని ఉన్న నివాసాలకు కరెంటు స్తంభాలు లేవని, లో వోల్టేజ్ సమస్య ఉందని తెలియజేయగా వెంట ఉన్న కరెంటు ఏఈ తో మాట్లాడి లోవర్ డే సమస్య లేకుండా అవసరమైతే కొత్త ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయమని ఆదేశించారు. అలాగే కొత్త కరెంటు స్తంభాలు పది రోజులలో ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు.

కాలనీలో మిషన్ భగీరథ నీళ్లు కొరత ఉందని తెలియజేయగా వెంట ఉన్న మిషన్ భగీరథ ఏఈ ని వివరణ అడగగా సమస్య ఉందని చెప్పి దానిని వెంటనే పరిష్కరిస్తానని తెలియజేశారు. ఈ సందర్భంగా కాలనీవాసులు ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావుకి కృతజ్ఞతలు తెలుపుతూ ఘనంగా సన్మానించారు...

ఈ కార్యక్రమంలో మండల నాయకులు రత్నం రమాకాంత్, బొంబోతుల రాజీవ్, రత్నం రజనీకాంత్, ఎండి నవాబ్, పెద్దినేని శ్రీనివాస్, నర్రా రాము, అరికెల తిరుపతిరావు, బి. వెంకటరెడ్డి, ఎండి ఖాసింబి, చెగొండి శ్రీనివాస్, సరెళ్ళ నరేష్, దొడ్డిపట్ల కోటేష్, క్రాంతి యూత్ నాయకులు గాడి విజయ్, ఆకుల వెంకట్, పుల్లగిరి నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు

# ముందస్తు జాగ్రత్తలతో బొగ్గు రవాణా వ్యవస్థను పటిష్ట పర్చాలి.

- జిఎం (సి హెచ్ పీ) ఎం. తిరుమల రావు.



**హైదరాబాద్ పెన్ పవర్:**అధికారిక పర్యటనలో భాగంగా మణుగూరు ఏరియాకు విచ్చేసిన జీఎం(సి హెచ్ పీ) ఎం. తిరుమల రావు మర్యాద పూర్వకంగా ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ ని వారి ఛాంబర్ లో కలిసిన సందర్భంగా జిఎం (సి హెచ్ పీ)గా బాధ్యతలు స్వీకరించి మొదటి సారిగా మణుగూరు ఏరియాకు విచ్చేసిన జిఎం(సి హెచ్ పీ) ఎం. తిరుమల రావుని ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ ఆత్మీయ సత్కరించారు. ఈ సందర్భంగా కే సి హెచ్ సీ పీ ని సందర్శించి బొగ్గు రవాణా ప్రక్రియను పరిశీలించిన అనంతరం జిఎం (సి హెచ్ పీ) ఎం. తిరుమల రావు సంబందిత అధికారుల తో మాట్లాడుతూ.. నిర్దేశిత లక్ష్యం మేరకు బొగ్గు ఉత్పత్తి చేసినంత మాత్రాన సరిపోదు. వినియోగుదారుల అవసర తగ్గ రీతిలో డిమాండ్ కు తగ్గ బొగ్గును సకాలంలో అందించాలంటే సరఫరా వ్యవస్థ ఎల్లప్పుడు ఎలాంటి బ్రేక్ డౌన్ కు అవకాశం లేకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేబట్టాలి. బొగ్గు నాణ్యతకు అధిక ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు, బొగ్గు రవాణా లో కీలక పాత్ర పోషించే బెల్ట్ సిస్టమ్ లో ఎలాంటి యాంత్రిక లోపాలు జరుగకుండా అనునిత్యం అధికారుల మరియు సంబందిత ఉద్యోగుల పర్యవేక్షణ కొనసాగాలి. ప్రస్తుత సమయంలో అవుతున్న బొగ్గు సరఫరాను మరింత ఎక్కువ స్థాయిలో రైల్వే మరియు రోడ్ మార్గంలో రవాణా జరిపేందుకు గాను యాంత్రిక శక్తిని పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని సూచించారు.

అనంతరం పీకేఓసీ-4 మరియు మణుగూరు ఓసి లను కూడా పరిశీలనకు వెళ్ళిన జిఎం (సి హెచ్ పీ) ఉపరితల గనుల వద్ద బెల్ట్ సిస్టమ్ ద్వారా బొగ్గు సరఫరా జరుగుతున్న విధానాన్ని, క్రషర్ పని తీరును, మెరిట్ వారిచే ప్రీ వే బిన్ పనులను పర్యవేక్షించారు మరియు ఆయా గనులలో ట్రక్కులలో జరుగుతున్న బొగ్గు లోడింగ్ సిస్టమ్ ను కూడా పరిశీలించారు. %ూ% అలాగే పికేఓసి- 2 లో ఈ మధ్యనే అవార్డు అయిన 10 ఎం టి పి ఏ బెల్ట్ కన్వేయర్ సిస్టమ్ గురించి వివరాలు తెలుసుకున్నారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ప్రాజెక్ట్ అధికారి పికేఓసి టి లక్ష్మీపతి గౌడ్ , డిజిఎం (పర్సనల్) ఎస్ రమేశ్, డిజిఎం(ఐఈ) కే వెంకట్ రావు , ప్రాజెక్ట్ ఇంజినీర్ పికేఓసి వీరభద్రుడు , డిజిఎం (పర్చేస్) శ్రీనివాస మూర్తి , డిజిఎం (క్వాలిటీ) వెంగళ రావు , డిజిఎం (కేసిహెచ్పి) మధన్ నాయక్ , డిజిఎం (ఫీనాన్స్) అనురాధా , ఎస్ఈ (ఈ%డ% ఎం) ఎన్ మధుసూదన్ , మేనేజర్ ఐటి సాయిల సురేశ్ , తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలే ప్రాణ వాయువులు

- మొక్కలు నాటుదాం..ప్రాణాలు నిలుపుకుందాం.
- డాక్టర్ మట్టా దయానంద్ .




**హైదరాబాద్ పెన్ పవర్:**నాటిన ప్రతి మొక్క వృక్షమవ్వాలని,వృక్షమయ్యే వరకు సంరక్షణ చర్యలు చేపడతామని తెలిపారు రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు డా.మట్టా దయానంద్ విజయ్ కుమార్.శుక్రవారం ఖమ్మం జిల్లా సత్తుపల్లి పట్టణంలోని తామర చెరువు, పరిసరాలలో వనమహోత్సవంలో భాగంగా టి.యూ.డబ్ల్యూ.జే(ఐ.జే.యూ) అనుబంద సత్తుపల్లి ప్రెస్ క్లబ్ ఆద్వర్యంలో మొక్కలను నాటారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు డా.మట్టా దయానంద్ విజయ్ కుమార్ ముఖ్య అతిదిగా హజరయ్యారు.ఈ సందర్భంగా మున్సిపాలిటీ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కలను ప్రెస్ క్లబ్ బాద్యులు,కౌన్సిలర్లు,వార్డు ఆఫీసర్లతో కలిసి మట్టా దయానంద్ మొక్కలు నాటారు.ఈ సందర్భంగా మట్టా మాట్లాడుతూ వార్డు ఆఫీసర్లు మొక్కల సంరక్షణ బాద్యతలు చూడాలని ,నూతనంగా గృహాలు నిర్మించే వారు 4 మొక్కలు నాటేలా చర్యలు తీసుకోవాలని,నాటిన మొక్కలు చనిపోతే వాటి స్థానంలో కొత్త మొక్కలు తెచ్చి నాటాలని సూచించారు.వన మహోత్సవం మాటలకే పరిమితం కాకుండా ప్రతి మొక్కను వృక్షంలా మార్చేలా చర్యలు తీసుకుంటామన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ తోట సుజలరాణి,వార్డు కౌన్సిలర్ కంటే నాగలక్ష్మి, నాయకులు చల్లగుళ్ళ నర్సింహరావు,కమల్ పాషా,పింగళి సామ్యేల్,ఆనంద్, అక్కిరెడ్డి,రవీందర్ రెడ్డి,మురళి రెడ్డి,జీవన్,శేఖర్,కుమారి, ప్రెస్ క్లబ్ అద్యక్షుడు బి.వి రామారావు , సభ్యులు సతీష్, మునీర్, కిరణ్,బట్రా శ్రీనివాస్, శ్రీకాంత్, పూరేటి శ్రీను,కిరణ్,కోటా అశోక్ రాజా, ఐ.శ్రీను,కమీషనర్ రవి తదితరులు పాల్గొన్నారు.

# బాధితులకు సత్వర న్యాయం జరిగేలా ప్రతి కేసులో సమగ్ర విచారణ చేపట్టాలి.

- సుజాతనగర్ పోలీస్ స్టేషన్ ను సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు.



**హైదరాబాద్ పెన్ పవర్:**జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సుజాతనగర్ పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. పోలీస్ స్టేషన్ రికార్డులను పరిశీలించారు. పలు కేసుల వివరాలను గురించి స్వయంగా అడిగి తెలుసుకున్నారు.పోలీస్ స్టేషన్ కు వచ్చే భాధితుల కు సత్వర న్యాయం అందేలా సమగ్ర విచారణ చేపట్టి భాద్యతగా వ్యవహారించాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను పరి శుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. పోలీస్ స్టేషన్లో పనిచేసే సిబ్బంది అందరూ కూడా వర్టికల్స్ వారీగా తమ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాలని సూచించారు.పోలీస్ స్టేషన్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల పట్ల కఠినంగా వ్యవహరించాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పి రెహమాన్,ఎస్బి ఇన్స్పెక్టర్ నాగరాజు, సుజాతనగర్ ఎస్సై జుబేదా మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## బిజెపి జిల్లా కార్యాలయంలో
# మీడియా సమావేశం

● వలిగొండ మండలం బిజెపి పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



హైదరాబాద్ పెన్ పవర్:బిజెపి జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి గారి ఆధ్వర్యంలో ఈరోజు మీడియా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ సమావేశం ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీ పార్లమెంట్ సభ్యులు బూర నర్సయ్య గౌడ్ గారు మరియు రాష్ట్ర ఉపాధ్యక్షులు %+%. మనోహర్ రెడ్డి ,చింతల రామచంద్రారెడ్డి గారుడాక్టర్ బూర నర్సయ్య గౌడ్ గారు మాట్లాడుతూ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ వాక్యాలు అందరూ విన్నారు.వారు చేసిన వ్యాఖ్యలు హిందు వ్యతిరేకి గా మాట్లాడారు వారి జీవిత లక్ష్యం హిందువులను దేశంలో లేకుండా చేయాలని ద్వేషం తో ఉన్నారు.ఆయన వ్యవహరించిన తీరు హిందువులు హింస వాదులు అని చేసిన మాటలను తీవ్రంగా ఖండిస్తున్నాను.ఎన్నికల్లో లబ్ది కోసం హిందువులగా వేషధారణ వేసి దేవాలయాలను సందర్శించి కపట ప్రేమ చూపించి ఈరోజు హిందువుల మీద ఇలా మాట్లాడటం చాలా సిగ్గుచేటు కాంగ్రెస్ పార్టీ మొదటినుండి హిందూ మతానికి హిందూ సమాజానికి వ్యతిరేకంగానే పనిచేసుకుంటూ వచ్చిందా మీకు నికృష్టపు బుద్ధి ఈ కాంగ్రెస్ పార్టీది రాష్ట్రంలో రేవంత్ రెడ్డి గారు ఆరు పథకాలు అమలు చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి ఈరోజు హామీలు గంగలో తొక్కేసి సొంత నిర్ణయాలు తీసుకోలేని దిక్కుతోచని పరిస్థితుల్లో ఉన్నాడు ఏ నిర్ణయం తీసుకోవాలన్న ఢిల్లీకి పోయి వాళ్ళ పర్మిషన్ తీసుకుంటే గాని ఇక్కడ అతను నిర్ణయం తీసుకొని పనిచేయలేని దినస్థితిలో ఉన్నట్లు కనిపిస్తుంది రాష్ట్రంలో నిరుద్యోగులకు మద్దతుగా మా యువమోర్చా నాయకులు ఈరోజు కలెక్టరేట్ వద్దా నిరుద్యోగులకు మద్దతుగా మహాధర్నా కార్యక్రమం చేపడుతుంటే పోలీసులు అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషనులకు తరలించడం సిగ్గుచేటుగా భావిస్తున్నాను రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరిని వదిలి నిరుద్యోగులకు న్యాయం చేసి వాళ్లకి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని మీ విలేకరుల సమక్షంలో డిమాండ్ చేస్తున్నాము కాంగ్రెస్ పాలన అంటేనే అవినీతికి మారుపేరు రాష్ట్రంలో ఇసుక మాఫియా పెట్రేగిపోతుంది మంత్రులకు నాయకులకు అండగా ఉంటున్న వారి మనుషులకు ఇసుక దందాలు విచ్చలవిడిగా చేస్తున్న పట్టించుకోని స్థితిలో ఉన్నారు జిల్లాలో ఇద్దరు మంత్రులు ఉన్నా ఏ మాత్రం పట్టించుకోకుండా పదేళ్లలో ఖాళీగా ఉండి ఇప్పుడు అధికారంలోకి వచ్చినటువంటి వారు 10 ఏళ్ల సంపాదన అవినీతితో ఇప్పుడే సంపాదించుదాం అన్న అత్యాశతో ఉండడం సిగ్గుచేటు అనిపిస్తుంది ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలుపరచకుంటే రాష్ట్రం ప్రభుత్వం మెడలు వంచి పని చేసే వరకు భారతీయ జనతా పార్టీ పోరాడుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో భువనగిరి పార్లమెంట్ ప్రబారి పాపారావు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రెడ్ల శ్రీనివాస్ రెడ్డి గారు, వీరెల్లి చంద్రశేఖర్ గారూ భువనగిరి పార్లమెంట్ కన్వీనర్ బండారపు లింగస్వామి గారూ తదితరులు పాల్గొన్నారు....

# రైతులకు ప్రతి దశలో అండగా ఉంటా...





● జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

హైదరాబాద్ పెన్ పవర్: నారు మడి నుంచి పంట అమ్మకం వరకు ప్రతి దశలో రైతుకు అండగా ఉంటూ అవసరమైన సలహాలు, సూచనలు అందజేసి రైతు లాభదాయక సాగు చేసే దిశగా అధికారులు పని చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ తల్లాడ మండలం మిట్టపల్లి గ్రామంలో వరి నాట్లున్న రైతుల పొలాలను పరిశీలించి, సాగు పద్ధతులను, పంటలో వచ్చే లాభం, సాగులో ఎదురవుతున్న ఇబ్బందులు, తదితర అంశాలపై రైతులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, వ్యవసాయంలో నారుమడి దగ్గరి నుంచి రైతులు పంట కోసి అమ్మకం చేసే వరకు ప్రతి దశలో రైతులకు అందుబాటులో ఉంటూ వారికి అవసరమైన సలహాలు, సూచనలు అందజేస్తూ అధిక లాభం పొందే విధంగా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని తెలిపారు. నాట్లు వేయడానికి ఎంత పెట్టుబడి అవుతుంది, పంటకు రోగాలు వస్తే వాడే పురుగు మందులు, ఎరువుల లభ్యత పురుగు మందుల లభ్యత, పంట దిగుబడి, కొనుగోలు కేంద్రాల ఏర్పాటు, ధాన్యం మిల్లులకు తరలింపు, రైతులకు జరిగే చెల్లింపు, తదితర ప్రతి దశలో రైతులకు అండగా ఉంటూ అవసరమైన సలహాలు, సూచనలు అందజేయాలని అన్నారు. నూతన సాగు పద్ధతులను రైతులకు వివరిస్తూ, తక్కువ పెట్టుబడితో అధిక లాభం వచ్చే విధంగా సూచనలు చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. పంట కొనుగోలు సమయంలో వరి ధాన్యం తరుగు గురి కాకుండా జల్లెడ పట్టి, నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తేవాలన్నారు. జిల్లా కలెక్టర్ స్వయంగా రైతులతో కలిసి పొలంలో వెదజల్లే పద్దతిలో వరి నాటు పద్ధతిని గమనించి, పొలంలో దిగి స్వయంగా చేపట్టారు.

వ్యవసాయ క్షేత్రం ప్రక్కనే రైతులతో నేలపై కూర్చుని వ్యవసాయ పద్ధతులు, పెట్టుబడి ఖర్చు, దిగుబడి, మార్కెటింగ్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆధునిక పద్ధతులు అవలంభించి, తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభం పొందేలా చూసుకోవాలన్నారు. వ్యవసాయ అధికారుల సూచనలు, సలహాలు పాటించాలన్నారు. ధరణి దరఖాస్తులపై సమస్యలు అడిగి తెలుసుకుని, వారికి సమాధానాలు ఇచ్చారు.

కలెక్టర్ పర్యటన సందర్భంగా జిల్లా వ్యవసాయ శాఖ అధికారిణి విజయనిర్మల, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు నర్సింహారావు, మండల వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు తదితరులు ఉన్నారు.

# శ్రీ చైతన్య విద్యాసంస్థల యాజమాన్యం అక్రమంగా ముద్రించి విక్రయిస్తున్న పుస్తకాల స్టోర్ రూమ్ సీజ్. - పి డి ఎస్ యు.

హైదరాబాద్ పెన్ పవర్:శ్రీ చైతన్య విద్యాసంస్థల యాజమాన్యం భద్రాచలం లోని రాజుపేట కాలనీలో రహస్యంగ ఒక గోడం ఏర్పాటు చేసుకొని పుస్తకాలను విద్యార్థులకు అధిక ధరలకు విక్రయిస్తున్నారని తక్షణమే శ్రీ చైతన్య విద్యాసంస్థ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పి డి యస్ యూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి కాంపాటి పృథ్వీ జిల్లా నాయకులు మునిగెల శివ ప్రసాద్ డిమాండ్ చేశారు. భద్రాచలం పట్టణంలో పి డి ఎస్ యు. భద్రచలం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం శ్రీ చైతన్య సంస్థల బుక్ స్టోర్ రూమ్ ముందు ఆందోళన చేపట్టారు వారు రహస్యంగా పుస్తకాలు విక్రయిస్తున్నారని స్థానిక ఐటిడిఏ పిఓ, విద్యాశాఖ అధికారి డీఈవో భద్రాచలం ఎంఈఓ లకు సమాచారం ఇచ్చారు. పి డి ఎస్ యు. నాలుగు గంటల పాటు ఆందోళన చేపట్టి చేసే అంత వరకు పోరాటం కొనసాగించింది. ఈ సందర్భంగా పి డి ఎస్ యు. నాయకులు మాట్లాడుతూ శ్రీ చైతన్య విద్యా సంస్థలు విద్యార్థులకు అక్రమ పుస్తకాలను ముద్రించి విద్యాస్థలి పేరుతో బిల్లులు మంజూరు చేసి విద్యార్థుల కు అధిక ధరలకు పుస్తకాలు



విక్రయిస్తున్న స్థానిక విద్యాశాఖ అధికారులు పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం ఎలాంటి స్పందన లేకుండా యాజమాన్యాలకు సహకరించే విధంగా విద్యాశాఖ అధికారుల పాత్ర ఉందని ఇది దుర్మార్గ మని వారు అన్నారు. కేవలం 1000 రూపాయలకు వచ్చే పాఠ్య, నోట్ పుస్తకాలను పది రెట్లు ధరను పెంచి విద్యార్థులకు విద్యార్థుల తల్లిదండ్రులకు బలవంతంగా ఒత్తిడి గురిచేసి పాఠ్యపుస్తకాలను మా దగ్గరే కొనుగోలు చేయాలని ఆంక్షలు విధించి లక్షలాది రూపాయలను సొమ్ము చేసుకుంటున్నారని వారు తెలిపారు. పుస్తకాల దందాను పి డి ఎస్ యు బహిరంగం చేయడంతో నిస్సిగ్గుగా శ్రీ చైతన్య ప్రిన్సిపాల్ ఈ స్టోర్ రూమ్ కు మాకు ఎలాంటి సంబంధం లేదని తెలుపుతూ నిర్లక్ష్యపు సమాధానాలు ఇచ్చాడని వారు అన్నారు. కానీ శ్రీ చైతన్య పేరు తో,పాఠశాల లోగోతో పుస్తకాలు ఎలా ముద్రించి విక్రయిస్తున్నారని ప్రశ్నించడంతో వారి అంతర్గత విషయాలు బహిర్గతం అయినాయని వారు అన్నారు. పెట్టెలకు అసలు విషయాలు తెలియడం తో పిఓ స్పందించి అక్రమంగా విక్రయిస్తున్న సుమారు 6 నుండి 8 లక్షల విలువ చేసే పుస్తకాలను భద్రాచలం తాహసిల్దార్ శ్రీనివాస్ సమక్షంలో పంచనామా చేసి పుస్తకాలను సీజ్ చేసి నన్నపనేని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఒక రూమ్ ను కేటాయించి పుస్తకాలను తమ ఆధీనంలో ఉండే విధంగా చర్యలు చర్యలు చేపట్టారు. తక్షణమే శ్రీ చైతన్య విద్య సంస్థ ఫీజుల దోపిడిని అక్రమ పుస్తక దందాను నియంత్రించే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు నాయకులు అర్జున్ తులసిరాం తదితరులు పాల్గొన్నారు.